RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 328 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం 9 ఆగష్టు 2024




# నీరజ్ కు రజతం

2లో

## హాకీలో కాంస్యం



పారిస్ ఒలింపిక్స్ లో ఒకే రోజు
భారత్ కురెండు పతకాలు

## ఎర్ర చందనం రక్షణకు సహకారం...



- ఏనుగుల సమస్యకు పరిష్కారం.!
- ఏడు అంశాలపై ఆంధ్రప్రదేశ్
- కర్ణాటక అంతరాష్ట్ర ఒప్పందం .
- ఎనిమిది కుంకీ ఏనుగులు ఆంధ్రప్రదేశ్ కు
- ఇచ్చేందుకు కర్ణాటక అంగీకారం.

2లో

జన్మభూమి - మా ఊరు



# త్వరలోనే జన్మభూమి-2 .!

- జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి.
- జన్మభూమి-2 త్వరలోనే ప్రారంభించాలి.
- అతి త్వరలోనే మొదటి దశ నామినేటెడ్ పదవుల భర్తీ
- ఏపీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో
- ముగిసిన టిడిపి పోలిట్ బ్యూరో సమావేశం.

2లో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విశేష గుర్తింపు పొందిన జన్మభూమి పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. 1995లో తొలిసారి అమలు చేసిన జన్మభూమి ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగా జన్మభూమి-2 పేరిట అమలులోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా పార్టీలో చర్చించి ముందుకెళ్లాలనే తీర్మానించారు.

## ఇండియా కూటమికి జై కొడుతున్న వైసిపి.!



4లో

## అంబటి రాంబాబు చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారం.!

### -ఏపీ పోలీస్ శాఖ.

-నారా దేవాన్ష్ కు ఆరుగురితో సెక్యూరిటీ ఇచ్చారన్న అంబటి రాంబాబు.
-అంబటి రాంబాబు వ్యాఖ్యలు వాస్తవదూరంగా ఉన్నాయన్న పోలీస్ శాఖ.
-దేవాన్ష్ కు ఎలాంటి రాష్ట్ర సెక్యూరిటీ లేదని స్పష్టీకరణ.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08:
ప్రాణహాని ఉన్న జగన్ కు భద్రత తగ్గించారని, ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ కు ఆరుగురితో సెక్యూరిటీ ఏర్పాటు చేశారని వైసీపీ నేత అంబటి రాంబాబు వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై ఏపీ పోలీస్ శాఖ స్పందించింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారం అని స్పష్టం చేసింది. ఆయన చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని పేర్కొంది. ఏపీ స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ చట్టం-2023 ప్రకారం ముఖ్యమంత్రితో పాటు, ఆయన కుటుంబ సభ్యులకు కూడా భద్రత కల్పించాలని చెబుతోందని ఏపీ పోలీస్ శాఖ వివరించింది. ఎస్ఎస్ జీ-2023 చట్టం ప్రకారం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు కూడా ఎస్ఎస్ జీ భద్రతకు అర్హులైనప్పటికీ, వారు ఎస్ఎస్ జీ నుంచి కానీ, ఐఎస్ డబ్ల్యూ నుంచి కానీ ఎలాంటి భద్రతను వినియోగించుకోవడంలేదని స్పష్టం చేసింది. నారా దేవాన్ష్ విషయంలోనూ ఇదే జరుగుతోందని, దేవాన్ష్ రాష్ట్ర భద్రతను వినియోగించుకోవడంలేదని ఏపీ పోలీస్ శాఖ తేల్చి చెప్పింది.

## కాంగ్రెస్ లో షర్మిల ఒంటరి అవుతున్నారా.



4లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎర్ర చందనం రక్షణకు సహకారం...

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08:
'ఆంధ్రప్రదేశ్ %-% కర్ణాటక రాష్ట్రాల మధ్య ఎల్లప్పుడూ ఓ సహృద్భావ వాతావరణం ఉంటుంది. రెండు పొరుగు రాష్ట్రాలు పాలనపరమైన విషయాల్లో, ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో ఒకరికొకరు సహకరించుకోవడంలో ముందుంటాయి. అటవీ శాఖపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల సమష్టి సమావేశంలో ఏడు ప్రత్యేకమైన అంశాలు చర్చకు వచ్చాయి. దీనిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు, అధికారులు ఏకాభిప్రాయం వెలిబుచ్చి మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎం.ఓ.యూ) చేసుకోవడం ఆనందం కలిగించింది. కీలకమైన అంశాలపై చర్చ జరగడంతో పాటు భవిష్యత్తులో రెండు రాష్ట్రాల అటవీ అధికారులు సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. గురువారం బెంగళూరు విధానసౌధలో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే తో పవన్ కళ్యాణ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇరు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై ఎం.ఓ.యూలు కుదుర్చుకొని సంతకాలు చేశారు. ఈ సమావేశం అనంతరం పవన్ కళ్యాణ్ , ఈశ్వర్ ఖండ్రే సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ శాఖా మంత్రిగా అధికారులతో సమీక్ష సందర్భంగా కర్ణాటక సరిహద్దును పంచుకుంటున్న చిత్తూరు జిల్లా గ్రామాలతో పాటు పార్వతీపురం మన్యం ప్రాంతంలో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉందని నా దృష్టికి వచ్చింది. ఇవి పంట పొలాలను నాశనం చేయడం వల్ల విపరీతమైన ఆస్తినష్టం జరగడంతో, ప్రాణనష్టం కూడా జరుగుతోంది. దీనికి పరిష్కారంగా ఏనుగుల దారి మళ్లించేందుకు ఎంతగానో ఉపయోగపడే కుంకీ ఏనుగుల ప్రస్తావన వచ్చింది. కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీశాఖ వద్ద ఉన్నాయని అధికారులు చెప్పగానే, కర్ణాటక పాలకులతో మాట్లాడాను. వారు వెంటనే స్పందించి నన్ను బెంగళూరు రావాలని ఆహ్వానించడం ఆనందం కలిగించింది. ఆంధ్రప్రదేశ్ కు సహకారం అందించడానికి సిద్ధమైన కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇక మీదట కూడా రెండు రాష్ట్రాలు ఇదే సహకారంతో సమష్టిగా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను.

**ఏడు అంశాలపై ప్రత్యేకంగా చర్చించాం**

వేటగాళ్లను నియంత్రించడం, వన్యప్రాణుల వేట విషయంలో కఠినంగా ఉండాలని నిర్ణయించాం. ఇరు రాష్ట్రాల అటవీ అధికారులు వేటను పూర్తిగా నిషేధించేందుకు, దాని వెనుక కారణాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు తగు విధంగా ఉమ్మడిగా ముందుకు వెళ్తారు. అడవుల్లో వన్యప్రాణులు సైతం వసుధైక కుటుంబంలో ఓ భాగం. వాటి రక్షణకు కట్టుబడి ఉన్నాం.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడిగిన వెంటతనే 8 కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం ఇవ్వడానికి అంగీకరించింది. వీటికి తగిన శిక్షణ ఇచ్చి పంపడమే కాకుండా, పర్యవేక్షణ చేసేందుకు కూడా అంగీకరించింది. వీటి వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏనుగుల వల్ల పంట, ఆస్తి నష్టం తగ్గుతుందని ఆశిస్తున్నాం. కుంకీ ఏనుగులపై సత్వర నిర్ణయం తీసుకున్నందుకు ఆనందంగా ఉంది.
ఎకో టూరిజం అభివృద్ధికి రెండు రాష్ట్రాల్లో ఉన్న అవకాశాలను చర్చించాం. అలాగే సఫారీ, జంగిల్ టూర్ వంటి పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఉన్న అవకాశాలపై చర్చించాం. పర్యావరణ హితమైన ఎకో టూరిజం ప్రోత్సాహం మీద చర్చించాం.
పూర్తిస్థాయిలో అడవులు, వాటి రక్షణ విషయంలో రెండు రాష్ట్రాల అధికారులు సమష్టి సహకారంతో ముందుకు సాగుతారు. వర్క్ షాపులు, సమావేశాలు నిర్వహణతో ముందుకు వెళ్తారు. పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించాం.

**కన్నడలో అనర్గళంగా మాట్లాడటం నేర్చుకుంటాను**

కన్నడ సంస్కృతి, సంప్రదాయాలంటే నాకు అమితమైన గౌరవం. ఇక్కడి భాష గొప్పగా ఉంటుంది. కన్నడలో అనర్గళంగా మాట్లాడేలా నేర్చుకుంటాను. కన్నడ కంఠీరవ, అగ్ర కథానాయకులు రాజ్ కుమార్ నటించిన 'గంధద గుడి' సినిమాలో అటవీ పరిరక్షణ గురించి చెబుతుంది. అడవులకు రక్షణగా ఉండే డి.ఎఫ్.ఓ. పాత్రను హీరోగా ఆ చిత్రంలో చూపారు. ఇప్పుడు సినిమాల్లో ఆ తీరు మారింది. అడవులు కొట్టేవారు హీరోగా కనిపిస్తున్నారు. అడవుల రక్షణకు సామాజిక చైతన్యం కూడా చాలా అవసరం. ప్రజల్లో కూడా దీనిపై చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు మొదలు కావాలి. అటవీ ఉత్పత్తుల రక్షణ, వన్య ప్రాణులకు భద్రత, స్మగ్లర్లకు అడ్డుకట్ట వేసేందుకు అడవుల పెంపుదలకు ఆంధ్రప్రదేశ్ %-% తెలంగాణ ఉమ్మడిగా పనిచేస్తాయి. ఎం.ఓ.యూ ప్రకారం ఓ ప్రణాళికతో ముందుకు వెళ్తాం. అలాగే కర్ణాటక నుంచి అధికంగా యాత్రికులు శ్రీశైలం, తిరుమలకు వస్తుంటారు. ఆయా ప్రాంతాల్లో యాత్రీకుల సదన్ నిర్మాణం నిమిత్తం తగిన భూమి కేటాయించాలని కర్ణాటక ప్రభుత్వం కోరింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి స్థలాలు కేటాయించేలా చొరవ తీసుకుంటాను" అన్నారు.
ఈ సమావేశంలో కర్ణాటక రాష్ట్ర అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బ్రిజేష్ కుమార్ దీక్షిత్, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ శ్రీ చిరంజీవి చౌదరి, కర్ణాటక అటవీశాఖ అడిషనల్ చీఫ్ సెక్రటరీ మంజునాథ్ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో రద్దుకు కృషి చేయండి

**-నీటి హక్కులను వినియోగించుకోవడానికి కావలసిన రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టండి.**

**-రాయలసీమలో కరువు, వలసలను నిర్మూలించండి. -మంత్రులకు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం అక్టోబర్6, 23 న తీసుకొని వచ్చిన చీకటి జీవో అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని రాయలసీమ సాగునీటి సాధనా సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కోరారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరామిరెడ్డి, జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి తో కలిసి జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ను బుధవారం రోజు వెలగపూడి సెక్రటేరియట్లో కలిశారు.



ఎన్డీయే ప్రభుత్వంలో వర్షాకాలం ప్రారంభమైన తొలి మాసాల్లోనే కృష్ణా నదిలో వరదలతో శ్రీశైలం రిజర్వాయర్, నాగార్జునసాగర్ , పులిచింతల, ప్రకాశం బ్యారేజి నిండటంతో రైతాంగంలో ఆనందం నెలకొందని బొజ్జా ఈ సందర్భంగా మంత్రులకు తెలిపారు. కృష్ణా నది వరదలతో పరవల్లు తొక్కుతున్న నేపథ్యంలో కూడా ఈ నీటిని రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు మళ్లించడంలో అనేక అవాంతరాలు ఉన్న విషయాన్ని ప్రాజెక్టుల వారిగా ఈ సందర్భంగా మంత్రులకు వివరించారు. హంద్రీ - నీవా, గాలేరు నగరి, బ్రహ్మాసాగర్ ద్వారా తెలుగు గంగకు నీటి తరలింపులలో వున్న సమస్యలు, గత ఏడు సంవత్సరాలుగా మరమ్మత్తులు నోచుకోక నిరుపయోగంగా వున్న అలగనూరు రిజర్వాయర్, కుంగిన రివిట్మెంట్ తో గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులు, లక్షలాది ప్రజల దాహార్తని తీర్చే గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాలపై జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణరెడ్డి, బొజ్జా దశరథరామిరెడ్డి లు మంత్రులకు వివరించారు. ఈ అవాంతరాలు అనేక దశాబ్దాలుగా కొనసాగుతున్నాయని వీటిని సవరించి కృష్ణానది నీటిని సమగ్రంగా రాయలసీమ ప్రాజెక్టులు పొందడానికి కావలసిన నిర్మాణాల పట్ల ప్రత్యేక దృష్టిని పెట్టాలని బొజ్జా మంత్రులను కోరారు. దీని కోసం తక్షణమే చేపట్టాల్సిన మరమ్మతులకు కావాల్సిన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. తక్షణమే చేపట్టే కార్యక్రమాలతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు నీరు లభించడానికి చేపట్టవలసిన ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు, రిజర్వాయర్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టితో ఒక ప్రణాళికను రూపొందించి, రాయలసీమలో కరువు, వలసలను నివారించాలని జలవనురుల శాఖ మంత్రికి బొజ్జా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వ్రాసిన "నీటి అవగాహనే రాయలసీమకు రక్ష" పుస్తకాన్ని మంత్రి నిమ్మలకు బొజ్జా ఇచ్చారు. బొజ్జా వివరించిన సాగునీటి అంశాలపై మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఆ విధంగా కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు. మంత్రులు ఎన్ ఎండి ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డి కూడా రాయలసీమ సాగునీటి అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. అంతకు ముందు జల వనరుల శాఖ (సాగునీరు) ఇ ఎన్ సి వెంకటేశ్వరావు, జల వనరుల శాఖ (అంతర్ రాష్ట్ర విభాగం) ఇ ఎన్ సి శ్రీనివాస్ లను బొజ్జా కలిసి పై విషయాలను అధికారుల దృష్టికి కూడా తీసుకొని పోయారు . ఈ విషయాలను ప్రభుత్వం ముందు ఉంచి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని చెప్పి వారు హామీ ఇచ్చారు. మంగళవారం నాడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకాన్ని బొజ్జా అందచేసి వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి అండగా వుండాలని మంత్రి ఆనంకు బొజ్జా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వాడల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్ లో ఒకే రోజు భారత్ కురెండు పతకాలు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08:
గత ఒలింపిక్స్ లో బంగారు పతకాలు విజేత నీరజ్ కు ఈ ఒలింపిక్స్ లో సిల్వర్ మెడల్ లభించింది. జావిలిన్ త్రో విభాగం లో జరిగిన ఫైనల్స్ లో పాక్ కు చెందిన నదీం బంగారు పతకాన్ని ఎగరేకుపోయాడు. నీరజ్ రెండో స్థానానికి పరిమితమై రజతం గెలుచు కున్నాడు
గోల్డ్ మెడల్ సాధించిన అర్షద్ నదీమ్ పురుషుల జావెలిన్ త్రోలో 92.97 మీటర్ల విసిరి కొత్త రికార్డు సృష్టించాడు. ఇదే అతడి బెస్ట్ త్రో. నీరజ్ గత మార్క్ ను దాటినా నదిమ్ దరిదాపులలోకి చేరుకోలేక పోయాడు. నీరజ్ 89. 45 మీటర్లు మాత్రమే విసిరి సెకండ్ ప్లేస్ కు పరిమితమయ్యాడు . దీంతో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు..కాంస్య పతకం అండర్సన్ పీటర్స్ కు లభించింది.
నీరజ్ మొత్తం 6 త్రో లు చేస్తే అందులో నాలుగు ఫౌల్స్ చేయడంతో పసిడి కలకు దూరమయ్యాడు.







పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు నాలుగో పతకం లభించింది. భారత పురుషుల హాకీ జట్టు కాంస్యం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్ లో భారత్ 2-1 తేడాతో స్పెయిన్ ను ఓడించింది. సూపర్ ఫామ్ లో ఉన్న భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ 18వ నిమిషంలో మార్క్ మిరాలెస్ చేసిన గోల్ తో స్పెయిన్ బోణీ కొట్టింది. అయితే, హర్మన్ ప్రీత్ 30, 33వ నిమిషాల్లో రెండు గోల్స్ చేసి భారత్ ను 2-1తో ఆధిక్యంలో నిలిపాడు. ఇక, సెకండ్ హాఫ్ లో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. మొత్తమ్మీద భారత్ తన స్థాయికి తగ్గట్టుగా ఆడి పారిస్ ఒలింపిక్స్ లో మూడో స్థానంలో నిలవడం ద్వారా కాంస్యం కైవసం చేసుకుంది. కాగా, భారత హాకీ జట్టు గోల్ కీపర్ శ్రీజేశ్ కు ఇదే చివరి మ్యాచ్. శ్రీజేశ్ తన అంతర్జాతీయ కెరీర్ కు ఈ మ్యాచ్ తో రిటైర్మెంట్ ప్రకటించాడు.హాకీ, షూటింగ్ లో ఈ మెడల్స్ లభించాయి.

# త్వరలోనే జన్మభూమి-2 పథకాన్ని ప్రారంభిస్తాం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విశేష గుర్తింపు పొందిన జన్మభూమి పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. 1995లో తొలిసారి అమలు చేసిన జన్మభూమి ఇప్పటి అవసరాలకు తగ్గట్టుగా జన్మభూమి-2 పేరిట అమలులోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా పార్టీలో చర్చించి ముందుకెళ్లాలనే తీర్మానించారు. ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణపై ఆలోచన చేస్తున్నామన్న నారా లోకేశ్, త్వరలోనే దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందిస్తున్నామని అన్నారు. గుంటూరు జిల్లాలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలోని ఎన్టీఆర్ భవన్?లో పొలిట్ బ్యూరో భేటీ నిర్వహించారు. దాదాపు 3 గంటల పాటు ఈ సమావేశంలో చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలోనే జన్మభూమి-2 ప్రారంభించనున్నట్లు తెలిపిన చంద్రబాబు, ప్రవాసాంధ్రలోనూ ఉన్నతంగా స్థిరపడిన వారిని ఇందులో భాగస్వాములను చేయాలని సూచించారు.
నైపుణ్య గణన దేశంలోనే తొలిసారిగా చేపట్టాలని, త్వరలోనే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచనలు చేశారు. 100 రూపాలయ రుసుముతో సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల రూపాయల ప్రమాదబీమా కల్పించనున్నట్లు వెల్లడించారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నందున రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు పెద్ద పీట వేస్తున్నామని వెల్లడించారు. కొన్ని నామినేటెడ్ పదవులు కొలిక్కి వచ్చాయని టీడీపీ పోలిట్ బ్యూరో సమావేశంలో అధినేత చంద్రబాబు తెలిపారు. మొదటి దశ నామినేటెడ్ పదవులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకు తగ్గుతోందనే అభిప్రాయం పొలిట్‌బ్యూరోలో వ్యక్తమైంది. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయని నేతలు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పార్డీ బలోపేతంపైనా దృష్టి సారించాలని నిర్ణయించారు. పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానించేలా పొలిట్ బ్యూరోలో ప్రణాళికలు రచించారు. పార్టీ ప్రతినిధులు ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు. పార్టీ కోసం కష్టబడిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదనీ, ప్రాణాలకు తెగించి కష్టబడిన కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చంద్రబాబు స్పష్టంచేశారు. అక్రమ కేసులున్న పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా పరిగణిస్తామన్నారు. రాష్ట్రంలో జలాశయాలన్నీ నిండటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. ఇసుక జోలికి వెళ్లద్దని నేతలు మరోసారి గట్టిగానే చెప్పారు.నామినేటెడ్ పదవులకు ఎవరి సిఫార్సులతపనిలేదని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో కూటమి తరఫున కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని చెప్పారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని అధినేత చెప్పారన్నారు. అన్ని పనులు వెంట వెంటనే అయిపోవాలని కార్యకర్తలు గాబరా పడుతున్నారని, కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు.జన్మభూమి 2 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. పోలిట్ బ్యూరోలో 55 రోజుల పాలనపై చర్చించామని ఆయన తెలిపారు. ప్రాజెక్టులు నిండటంతో, జగన్ గుండె నీరుగారుతోందని అన్నారు. నామినేటెడ్ పోస్టులు అతి త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని వెల్లడించారు.
ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత మరోసారి హెచ్చరించారన్నారు. జనాభా నియంత్రణ వలన డీలిమిటేషన్?లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఒక్క యూపీలోనే 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశంలో 160 మాత్రమే ఉంటాయని అన్నారు. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.
పార్టీని, ప్రభుత్వాన్ని అనుసంధానించేలా పొలిట్ బ్యూరోలో ప్రణాళికలు రచించామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పార్టీ ప్రతినిధులు ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని నిర్ణయించామని అన్నారు. పార్టీ కోసం కష్టబడిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని స్పష్టంచేశారు. ప్రాణాలకు తెగించి కష్టబడిన కార్యకర్తల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అక్రమ కేసులున్న పార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా పరిగణిస్తామని తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామని కొల్లురవీంద్ర వెల్లడించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 9 ఆగష్టు 2024

# మృతి చెందిన సుబ్బరాయుడు కుటుంబాన్ని పరామర్శించేందుకు నేడు మాజీ సీఎం జగన్ రాక..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:
సీతారాంపురం గ్రామంలో హత్యా ఘటనలో మృతి చెందిన సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శుక్రవారం మాజీ సీఎం జగన్ మోహన్రెడ్డి రానున్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించి నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి నందు గురువారం మధ్యాహ్నం వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆద్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి ,సూర్యనారాయణరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రధానంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో టీడీపీ ప్రభుత్వంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలను, నాయకులను టార్గెట్ చేసి దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మారణకాండలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైన విధానం కాదన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఇక నుండి దాడులు, హత్యలు జరగవని, లా అండ్ ఆర్డర్ బాగా పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెబుతూనే మారణకాండను సృష్టిస్తున్నారని, హత్యాకాండను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. సీతారాంపురం గ్రామంలో పోలీసుల సాక్షిగా వైఎస్సార్సీపీ మద్దతు దారుడు పెద్ద సుబ్బరాయుడును దారుణంగా హత్యగావించడం, పోలీసులను బెదిరించడం టీడీపీ నాయకుల భరితెగింపుకు తార్కాణం అన్నారు. ఈ దాడులను, హత్యాకాండను ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఖండిచాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి ఒక్క దాడి, దౌర్జన్యాలు, హత్యలు లోకేష్ రెడ్ బుక్ లిస్ట్ లో ఉన్నవి అమలు చేస్తున్నారన్నారు.



ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఘటనలను అరికట్టాలని, వైఎస్సార్సీపీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉండాలని రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్థానికంగా ఉన్న మాజీ ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, స్థానిక నాయకులకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. తాము వారికి అండగా ఉంటామన్నారు. ఇలాగే అప్రజాస్వామికంగా దాడులు, హత్యలు, దౌర్జన్యాలు, కబ్జాలు కొనసాగుతుంటే ప్రజల్లో తిరుగుబాటు తప్పక వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో జరిగిన ఈ ఘటనలకు టీడీపీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సీతారాంపురం గ్రామానికి శుక్రవారం రానున్నారని, ఉదయం 10.30 గంటలకు ఓర్వకల్ ఎయిర్ పోర్ట్ నుండి రోడ్డు మార్గంలో ఆళ్లగడ్డ జాతీయ రహదారి గుండా అయ్యలూరు గ్రామం మీదుగా సీతారామపురం గ్రామానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకొని హత్యాకాండలో మృతి చెందిన పెద్ద సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి అటుతర్వాత నంద్యాల చేరుకొని మాజీ ఎంపీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులతో సమావేశం నిర్వహించి రోడ్డు మార్గంలో నేరుగా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకొని బయలు దేరతారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిన వారు ఎక్కడైనా దాడులు చేసిన పరిస్థితులు ఉంటాయని అందుకు భిన్నంగా టీడీపీ నాయకులు గెలిచి కూడా వైఎస్సార్సీపీ కార్యకర్తలపై నాయకులపై దాడులు, హత్యలు చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికైనా పోలీసు అధికారులు లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో రెండు నెలల టీడీపీ పాలన దిగ్భ్రాంతికి గురిచేస్తుందన్నారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని తెలిపారు. టీడీపీ వారు చేస్తున్న దాడుల్లో అనామకులు బలి అవుతున్నారని చెప్పారు. సీతారాంపురం గ్రామంలో పెద్ద సుబ్బరాయుడును హత్య చేసిన టీడీపీ నాయకుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డికి 1991 నుండి ఎంతో నేరచరిత్ర ఉందని హత్యలు, పోర్జరీ సంతకాలతో భూ కబ్జాలు, 59 కేసులు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన నడుస్తున్నదని సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ఈ దాడులను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాగే దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతుంటే తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని అన్నారు.

# వివాదాస్పద సవరణ చట్టాన్ని తిరిగి సెలెక్ట్ కమిటీకి పంపాలి



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08: వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించి సెలెక్ట్ కమిటీకి పంపాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందించిన ముస్లిం మైనారిటీ సంఘాలు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ, సీఎం కి వినతి పత్రాన్ని అందిస్తూ వివాదాస్పద వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ముస్లిం సమాజానికి అనేక అపోహలు ఉన్నందున సమగ్ర చర్చ జరిగే విధంగా సెలెక్ట్ కమిటీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ ముస్లింలకు అన్ని విధాలుగా మా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అదే విధంగా మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి కూడా వినతి పత్రాన్ని అందించారు. ఈ భేటీలో ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ముఫ్తీ ఫారూఖ్, జామియత్ ఉలేమా ఏ హింద్ రాష్ట్ర కన్వీనర్ మౌలానా హుస్సేన్ అహ్మద్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్ గఫూర్ వక్ఫ్ బోర్డు సీఈఓ అబ్దుల్ ఖాదర్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్, టీడీ జనార్ధన్, శ్రీనివాస్ రెడ్డి, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్ పాల్గొన్నారు .?

# అనంతపురం సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ మృతి కి నివాళి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:
అనంతపురం సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ భౌతిక కా కాయానికి గురువారం అనంతపురంలో నంద్యాల జిల్లా సమితి తరుపున సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి.ఎన్. రంగ నాయుడు, ఈఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృ నబి రసూల్, ఏపీ జీపీ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద నుండి మెడికల్ కళాశాల వరకు జరిగిన అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం వి రమణ విద్యార్థి దశలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో సాగిన ఉద్యమానికి కన్వీనర్



గాను పని చేశారన్నారు. కళ్యాణదుర్గం ఏరియా పార్టీ కార్యదర్శిగా, అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి మహిళా రైతు విద్యార్థి యువజన శ్రామిక మహిళ రైతు సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహించారన్నారు. ముఖ్యంగా కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని సాగిన పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ఎం వి రమణకు ఉమ్మడి కర్నూల్ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన స్వామి రెడ్డి ,చదువుల రామయ్య డోన్ తాలూకా సిపిఐ నాయకులు నక్కి రామన్న గార్లులతో ఎంతో అవినాబావ సంబంధం ఉన్నదన్నారు. కమ్యూనిస్టు విలువలకు, నిస్వార్థం నిరాడంబరత, నిబద్ధత నిబద్ధత, అంకితభావం నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు గెలిచిన ఆదర్శమూర్తి అన్నారు. తన మరణానంతరం కూడా పార్థివ దేహం పదిమందికి ఉపయోగపడాలన్న సంకల్పంతో మెడికల్ కళాశాలకు దేహాన్ని దానం చేసి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు.

# అవినీతి, అసమర్ధ క్రీడా మంత్రిత్వ శాఖ డబ్ల్యూ ఎఫ్ ఐపై ఆగ్రహం

**-డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ.**
**-ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రఫీ.**

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2024 పారిస్ ఒలింపిక్స్ నుండి వినేష్ ఫోగట్‌ను ఏకపక్ష మరియు అన్యాయంగా అనర్హులుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇది భారతీయ క్రీడలకు ఎదురుదెబ్బ మాత్రమే కాదు, ఫెయిర్ ప్లే మరియు స్పిరిట్‌పై కఠోరమైన దాడి. లక్షలాది భారతీయ యువకుల ఆకాంక్ష. వినేష్ ఫోగట్ స్థితిస్థాపకత, ధైర్యం మరియు శ్రేష్ఠత యొక్క తిరుగులేని అన్వేషణకు చిహ్నం. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో పాతుకుపోయిన అస్వస్థతను బహిర్గతం చేసిన అధ్యాయం, మాజీ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్ అణచివేత పాలనకు వ్యతిరేకంగా ఆమె ప్రయాణం చారిత్రాత్మక పోరాటంతో ముడిపడి ఉంది. వినేష్ అనర్హత చుట్టూ ఉన్న పరిస్థితులు అనుమానాస్పదంగా ఉన్నాయి మరియు చెడు కుట్ర వైపు చూపుతున్నాయి. సహాయక సిబ్బంది మరియు కోచ్‌పై ఆమె అసంతృప్తి, ఆమె సన్నిహితులకు చెప్పలేని విధంగా యాక్సెస్ నిరాకరించడం, ఈ మొత్తం వ్యవహారంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పాత్రపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. తిరిగి ఏప్రిల్ నెలలో, వినేష్ ఒలింపిక్ క్వాలిఫైయర్‌లకు ముందు మా డబ్ల్యూ ఎఫ్ ఐకి కాల్ చేసి, కోచ్‌లపై తన ఆందోళనను వ్యక్తం చేశాడు. ఈ విషయంలో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు దాని అధికారుల పాత్రపై సమగ్రమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము. దేశం




నిజం తెలుసుకోవాలి. వినేష్ ఫోగట్‌పై అనర్హత వేటు వేయడం ఆమెకు అన్యాయం మాత్రమే కాదు, మన క్రీడా వ్యవస్థపై లక్షలాది మంది భారతీయులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయడమే. మేము వినేష్ ఫోగట్‌కు సంఘీభావంగా నిలబడి, 8 ఆగస్టు 2024న మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ మరియు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో కూడిన అవినీతి, అసమర్థ స్పోర్ట్స్ అథారిటీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయుకులు పట్టణ సహాయ కార్యదర్శి బొగ్గులేని సాయి, ప్రసాదు, జుబేద్, అజ్జు, భాష, ప్రసాదు, రమణ, శేఖర్, మా భాష, తదితరులు పాల్గొన్నారు. వినేష్ ఫోగట్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేయడంలో క్రీడా సోదరులు, మీడియా మరియు భారతదేశ ప్రజలు ఏకం కావాలని మేము కోరుతున్నాము. ఆమె పోరాటం మన పోరాటం.

# ఈ వికలాంగుడి బాధ పరిష్కరించేది ఎవరు..?

**-ట్రై సైకిల్ కోసం మూడు సంవత్సరాలుగా ఎదురుచూప**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 08:
బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఒక వికలాంగుడి బాధ పట్టేది ఎవరికి అన్న సమస్య ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళితే బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన రమణారెడ్డి అనే వికలాంగుడు రెండు సచ్చుపడడంతో రెండు కట్టల సహాయంతో నడవలేక ట్రై సైకిల్ కోసం గత మూడు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్కు, స్థానిక అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఈనాటి వరకు జిల్లా అధికారులు మొదలుకొనిమండల స్థాయి గ్రామస్థాయి అధికారుల వరకు ఆ వికలాంగుడి బాధ పట్టించుకునే నాధుడే



లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. బండి ఆత్మకూరు గ్రామం నుండి బస్టాండుకు రావాలంటే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ ఉంది. ప్రతిరోజు మూడు కిలోమీటర్లు రెండు కట్టల సహాయంతో నడవలేక నానా బాధలు పడుతున్నానని ట్రై సైకిల్ అందజేసి ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు. గతంలో ఎంపీ సహకారంతో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసేవారు. కానీ రమణారెడ్డి అనే వికలాంగుడు గతంలో ఉన్న ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్కు ఎన్నోసార్లు తమ బాధను మొరపెట్టుకున్న చూద్దాంలే అన్నారే తప్ప ఏ ఒక్కరూ తనను ఆదుకున్న దాఖలాలు లేవని ఆరోపిస్తున్నాడు. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ ఈ వికలాంగుడి బాధను గమనించి ట్రై సైకిల్ అందజేయగలరని, అందజేస్తారని ఆశిద్దాం.

# సీతారామపురం హత్య కేసులో మరికొందరు ముద్దాయిల అరెస్టు రిమాండ్ కు తరలింపు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:
నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా, ఆదేశాల మేరకు, నంద్యాల డి.ఎస్.పి ఎన్.రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో షేక్ ఇస్మాయిల్, ఇన్స్పెక్టర్ , ట్రాఫిక్ పిఎస్ I/C నంద్యాల రూరల్ సర్కల్ ఎస్ఐ మల్లికార్జున, బండ్లి ఆత్మకూర్ పీస్ సీసీ నాగార్జున రెడ్డి. 51 గోస్పాడు పీస్ మరియు ఇతర ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 03/04.08.2024 వ తేదీ అర్ధరాత్రి 12.20 ఏ ఏం గంటల సమయం లో పసుపులేటి సుబ్బరాయుడు వయస్సు 68 సంవత్సరాలు S/O జమాలయ్య ను కత్తులతో, రాళ్ళతో కట్టెలతో ఇనుప రాడ్ల తో దాడి చేసి కొట్టి తీవ్రమైన రక్త గాయాలు కలుగజేసి చంపి నటువంటి టీడీపీ పార్టీ అదే గ్రామానికి చెందినటువంటి బుడ్డా రెడ్డి శ్రీనివాస రెడ్డినీ మరియు అతని వర్గానికి చెందినటువంటి 4 గురు ముద్దాయిలను హత్య కేసులో 08.08.2024 వ తేదీ మధ్యానము 14-15 గంటలకు, యు.బొల్లవరం మెట్ట వద్ద అరెస్టు చేసినాము. హత్యకు ఉపయోగించినటువంటి రెండు కత్తులు, మూడు కట్టె లను, సీజ్ చేయడ మైనది. మిగతా ముద్దాయిలను అదుపు లోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు పనిచేయుచున్నాయి.
ఎఫ్ ఐ ఆర్ లో ఇవ్వబడిన 8- మంది ముద్దాయిలకు గాను ఇప్పటి వరకు 7- మందిని (ఏ 1 టూ ఏ 7) లను అరెస్టు చేయడమైనది. విచారణలో ముద్దాయిలుగా అదనము గా తేలిన 18- మందికి గాను 9- మందిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనది. ఇప్పటి వరకు మొత్తము 16 మందిని అరెస్ట్ చేయడమైనది.
మహానంది పిఎస్ Cr.No.108/2024 U/s 191(2), 191(3), 118, 103, 324(4), 324(5), 351, 329(4) r/w 190 BNS 2023 లో అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు




1) బుడ్డారెడ్డిగారి శ్రీనివాసరెడ్డి వయసు 51 సం//లు తండ్రి బి.రామచంద్ర రెడ్డి, సీతారాంపురం గ్రామము, మహానంది మండలము (ఏ-1)
2) కొరప్రోలు భారత్ రెడ్డి @ కంట రెడ్డి భరత్ రెడ్డి వయసు 19 సం// తండ్రి కొరప్రోలు తులసీశ్వర్ రెడ్డి ఏ ఈశ్వర్ రెడ్డి (ఏ-6) సీతారామపురం గ్రామం, మహానంది మండలము (ఏ-6)
3) షేక్ ముజైతుల్లాహ్ @ ముజావుద్దీన్ వయసు 37 సం//లు షేక్ మహబూబ్ బాష, దేవనగర్, నంద్యాల్ టౌన్ (ఏ-21)
4) కందుల రామాభూపాల్ రెడ్డి @బుక్కాపురం భూపాల్ రెడ్డి వయసు 43 సం//లు S/o కందుల రామ సుబ్బా రెడ్డి, బుక్కాపురం, మహానంది మండలం (ఏ-24 )
5) దూదేకుల ఖాసిం @ పెద్ద ఖాసిం వయసు 41 సం//లు S/o దూదేకుల ఖాసిం సీతారామపురం గ్రామం, మహానంది మండలం (ఏ-26)

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## జిల్లాలో విద్యా కమిటీ ఎన్నికల నిర్వహణ బందోబస్తు విధులను పరిశీలించిన జిల్లా ఎస్పీ .



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పొన్నాపురం కాలనీ ఎన్జీవోస్ కాలనీలలో ఉన్న పాఠశాలలను సందర్శించి అక్కడి బందోబస్తు విధులు ఎన్నికల నిర్వహణను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

## మాతృభూమికి కళార్చన వేడుకలలో వ్యాసరచన పోటీలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:

కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం తెలుగులో " మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార మార్గాలు " అంశంపై, ఆంగ్లంలో " విద్యార్థులు యువత పై సోషల్ మీడియా ప్రభావం ", హిందీలో "మీకు నచ్చిన గొప్ప కవి లేదా గొప్ప రచయిత " అన్న అంశాలపై వ్యాసరచన పోటీలు జూనియర్ ,సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. 400 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు.కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, నిర్వాహకులు మజీద్, మధు, హర్ష, కిషోర్, పోటీలు పర్యవేక్షించారు.

**శుక్ర వారం నిర్వహించే పోటీలు:**తెలుగు, ఆంగ్ల భాషలలో జూనియర్, సీనియర్ విభాగాలలో వక్తృత్వపు పోటీలు.ఉదయం 10 గంటలకు తెలుగులో"యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఒక గొప్ప వ్యక్తి".మధ్యాహ్నం 2 గంటలకు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యత "అన్న అంశాలపై వకృత్వ పోటీలు, 3 గంటలకు జరుగుతాయి సీనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలు జరుగుతాయి.

## ఇండియా కూటమికి జై కొడుతున్న వైసిపి.!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 08: వైసీపీ తన బాట ఏమిటో నిర్ణయించేసుకుంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారం కోల్పోయిన తరువాత కేంద్రంలో బీజేపీకి వత్తాసు పలకడం వల్ల ఇక ఉపయోగం లేదని నిర్ణయించుకుందా?అంటే గురువారం (ఆగస్టు 8) లోక్ సభలో ఆ పార్టీ వ్యవహరించిన తీరు చూస్తే ఔనని అనిపించక మానదు. జగన్ తన మెడపై వేళాడుతున్న అక్రమాస్తుల కేసుల నుంచి బీజేపీ రక్షిస్తుందన్న ఉద్దేశంతో ఆ పార్టీ తెలుగుదేశంతో జత కట్టినా ఇప్పటి వరకూ మోడీపై కానీ, కమలం పార్టీపై కానీ విమర్శలకు పాల్పడలేదు. చంద్రబాబు సర్కార్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయంటూ ఆయన హస్తినలో ధర్నా చేసిన సమయంలో కూడా ఏపీ ప్రభుత్వంలో భాగస్వామి అయిన బీజేపీని పల్లెత్తుమాట అనలేదు. అదే సమయంలో ఇండియా కూటమి పార్టీలను ధర్నాకు ఆహ్వానించారు.

ఒక విధంగా తనకు మద్దతు ఇవ్వకుంటే రాజ్యసభలో బీజేపీకి వ్యతిరేకంగా గళమెత్తేందుకు, బిల్లుల ఆమోదం విషయంలో సహాయ నిరాకరణ చేసేందుకు వెనుకాడేది లేదన్న సందేశాన్ని పంపారు. అక్కడితో ఆగకుండా ధర్నా అనంతరం తమ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డిని రెండు సార్లు కేంద్ర హోంమంత్రి, బీజేపీ కీలక నేత అయిన అమిత్ షా వద్దకు రాయబారానికి పంపారు. అయితే అవేమీ ఫలించకపోవడంతో ఇక అమీతుమీ తేల్చుకునేందుకే సిద్ధపడ్డారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఆ విశ్లేషణలకు అనుగునంగానే వైసీపీ సభ్యులు లోక్ సభలో కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును వ్యతిరేకించింది.మోడీ సర్కార్ లోక్ సభలో వక్ఫ్ బోర్డు బిల్లును గురువారం (ఆగస్టు 8) లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఆ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. లోక్ సభలో వైసీపీ వ్యతిరేకత వల్ల మోడీ సర్కార్ కు ఎటువంటి ఇబ్బందీ కలగదన్న సంగతి విదితమే. అయితే ప్రస్తుత పరిస్థితిలో రాజ్యసభలో కూడా వైసీపీ ఇదే పద్ధతిని అనుసరిస్తే బీజేపీకి ఒకింత ఇబ్బందే.

దీంతో లోక్ సభలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీ తన అడుగులు ఇండియా కూటమి వైపే అన్నస్పష్టమైన సంకేతాన్ని పంపారు. దీంతో ఇక రాజ్యసభలో వైసీపీ మద్దతు అవసరం లేకుండానే బిల్లుల ఆమోదానికి అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే వైసీపీ, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులతో బీజేపీ టచ్ లోకి వెళ్లింది. ఇక ఆ పార్టీల నుంచి కమలంలోకి జంపింగులు షురూ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మొత్తం మీద ఇంత వరకూ అటూ ఇటూ అన్నట్లుగా ఊగిసలాట ప్రదర్శించిన జగన్ ఇక కమలం పార్టీతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించుకున్నారని లోక్ సభలో కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును వైసీపీ వ్యతిరేకించడం ద్వారా తేటతెల్లమైందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08: 83వ క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలను ఆళ్లగడ్డ యూనిట్ ఆధ్వర్యంలో నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి హేమలత రెడ్డి ఆధ్వర్యంలో ప్రజ్ఞా పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీగా గాంధీజీకి జై నెహ్రూజీకి జై సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జై మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కి జై నేతాజీ కి జై యూసఫ్ మహర్ అలీ కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాలతో ఆర్ ఎం బి బంగ్లా వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల అర్పించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకొని ఘనమైన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మండి షర్బుద్దీన్ ఉపాధ్యాయుడు మద్దిలేటి పాల్గొన్నారు ఈ సందర్భంగా అమిర్ భాష మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమం చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగినదని తెలుపుతూ క్విట్ ఇండియా ఉద్యమానికి నేటికీ 82 సంవత్సరాలు పూర్తి అయ్యి 83వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తెలుపుతూ భారతావనిని ఏకం చేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి గాంధీజీ నాయకత్వంలో 1942వ సంవత్సరం ఆగస్టు ఎనిమిదవ తేదీన బొంబాయి లోని గోవాలియా ట్యాంక్ వద్ద మైదానంలో సాయంత్రం 6 గంటలకు ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీజీ నోటి నుండి కరో యా మరో సాదించండి లేదా చనిపోండి డు ఆర్ డై అంటూ విప్లవాత్మకమైన నినాదాలతో క్విట్ ఇండియా ఉద్యమం మైదానంలో ఉన్న లక్షలాది ప్రజలలో దేశభక్తితో స్ఫూర్తిగా నిలిచింది ఉద్యమం పల్లె ప్రాంతాల నుండి నగర ప్రాంతాలలో జన జాతృతమై భారత స్వాతంత్రానికి రావడానికి మరుపురాని ఘట్టంగా నిలిచిపోయింది.

## కాంగ్రెస్ లో షర్మిల ఒంటరి అవుతున్నారా.?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 08: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో షర్మిల ఒంటరి అవుతున్నారా? అంటే అవుననే అంటున్నాయి పార్టీ వర్గాలు. నిజానికి కాంగ్రెస్ పార్టీ అంటే ఒక బలమైన నాయకులతో కూడిన పార్టీగా ఇప్పటికీ గుర్తింపు ఉంది.ఏపీలో చాలామంది సీనియర్ నాయకులు ఇప్పటికి పార్టీకి అండగానే ఉన్నారు. వీరిలో పల్లంరాజు, రఘువీరారెడ్డి, శైలజనాథ్ అదే విధంగా కేంద్ర మంత్రులుగా పని చేసిన వారు కూడా ఇప్పుడు ఈ కోవలోనే ఉన్నారు. అయితే వీరందరినీ కలుపుకొని వెళ్లాల్సిన షర్మిల.. తన ఏకపక్ష వైఖరితో పార్టీని ముందుకు నడిపిస్తున్నారు.

అంటే, ఆమె ఉద్దేశం ఏంటంటే ఇంతమంది నాయకులు కూడా ఈ పది ఏళ్ల కాలంలో పార్టీని ఏమీ చేయలేకపోయారు.. కనీసం పుంజుకునేలా చేయలేకపోయారు కాబట్టి వీరంతా వేస్ట్ అనుకునే పద్ధతిలో ఆమె వ్యవహరిస్తున్నారని సీనియర్ల మధ్య జరుగుతున్న చర్చ. నిజానికి రఘువీరారెడ్డి ఏమి చేయలేదా? అంటే ఆయన బానే కష్టపడ్డారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్నారు. పాదయాత్ర కూడా చేశారు. బలమైన నాయకుల్ని ఆయన ఎంపిక చేసి పోటీలో పెట్టారు. కానీ ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పార్టీని దెబ్బతీసింది. ఇక, 2019 ఎన్నికల సమయంలో పార్టీ అధ్యక్షులుగా ఉన్న సాకే శైలజనాథ్ కూడా బలంగానే రాష్ట్ర వ్యాప్తంగా తిరిగారు. ఎస్సి నాయకుడిగా ఆయన ఎస్సీ సామాజిక వర్గాన్ని బలోపేతం చేయడంలోను, పార్టీ వైపు తిప్పడంలోనూ ఎంతో ప్రయత్నం అయితే చేశారు. కానీ అసలైన వ్యతిరేకతను ఎదుర్కోవడంలో వీరిద్దరూ విఫలమయ్యారు. దానిని పరిష్కరించి ప్రజలను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లించే దిశగా ఒక అడుగు వేస్తారు అన్న ఉద్దేశంతోనే వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిలకు కాంగ్రెస్ పార్టీ పగ్గాలు ఇచ్చింది.కానీ. షర్మిల మాత్రం ఇప్పుడున్న వారందరూ పనికిరాని నాయకులుగా.. తను మాత్రమే భారీ ఎత్తున పార్టీని లైన్లో పెట్టే నాయకురాలిగా భావిస్తూ సీనియర్లను పక్కన పెడుతున్నారనేది పార్టీలో సాగుతున్న చర్చ. నిజానికి పార్టీకి ఓటు బ్యాంకు లేకపోవచ్చు కానీ బలమైన కేడర్ ఇప్పటికి ఉంది. ఎన్నికలకు ముందు అనంతపురంలో జరిగిన సభకు సుమారు ఐదు లక్షల మంది హాజరు అయ్యారు. అలాంటి పార్టీకి కావాల్సింది అందర్నీ కలుపుకొని వెళ్లాల్సిన నాయకుడు. ప్రజల సమస్యల ఏమిటో ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి మధ్య తెగిపోయిన విషయం ఏంటో తెలుసుకుని దాన్ని సరి చేసేదిగా అడుగులు పడాలి. కానీ షర్మిల ఆ రకంగా కాకుండా వ్యక్తిగత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు వెళుతుండడంతో సీనియర్లు ఆమెను దాదాపు వదిలేశారని అంటున్నారు. ఎన్నికలకు మధ్యలోనే షర్మిలను పక్కన పెట్టిన ట్టు చెబుతున్నారు. ఇక తరచుగా పార్టీలో జోక్యం చేసుకునే కేవీపీ రామచంద్రరావు, పల్లంరాజు వంటి వారు కూడా ఆమెను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఆమెకు దూరంగా ఉంటున్నారు. అయితే పార్టీ అధిష్టానం మాత్రం షర్మిల వైపే మొగ్గు చూపడం వెనుక వేరే కారణాలు ఉన్నాయని ఒక చర్చ ఉంది. దీంతో పార్టీ పరంగా వీరంతా షర్మిలను దూరం పెట్టి.. పని చేసుకుంటూ పోతున్న పరిస్థితి కనిపిస్తోంది. మరి ఈ పరిస్థితి ఎన్నాళ్ళు ఉంటుంది? ఏం జరుగుతుందనేది వేచి చూడాలి.

# దక్షణ భారత దేశానికి గోల్డ్ హబ్ గా మంగళగిరి.!

- -చేనేత కళాకారుల ఆదాయం పెరిగేలా కార్యచరణ.
- -పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి ఎజెండా.
- -ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపే.
- -పేదరికం లేని మంగళగిరి కోసం నా నిరంతర కృషి.
- -పద్మశాలీయ బహూత్తమ సంఘం సామాజిక సేవలు భేష్.
- -మంగళగిరిలో కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన లోకేష్.



ఆంధ్ర ప్రగతిమంగళగిరి ఆగస్టు 08: పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అన్నివర్గాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని మంత్రి లోకేష్ గురువారం ఉదయం ప్రారంభించారు. శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్, బ్రాహ్మణి దంపతులకు బహుత్తమ సంఘం పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయాన్ని దర్శించుకొని లోకేష్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతలు తన ఆత్మ బంధువులని, ఎన్నికల్లో వారు తనపై చూపిన అభిమానం జీవితంలో మరువలేనని అన్నారు. మంగళగిరి చేనేతకు గత వైభవం కల్పించేందుకు అన్ని చర్యలూ చేపడతానని చెప్పారు.చేనేత కార్మికుల ఆదాయం పెంచడానికి పైలెట్ ప్రాజెక్టుగా వీవర్స్ శాల ఏర్పాటు చేసి టాటా తనేరా కంపెనీతో మార్కెట్ లింకేజ్ చేశామని అన్నారు. చేనేత లో భాగస్వామ్యం అయిన అన్ని విభాగాల కార్మికులకు ఆదాయం పెరిగే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నాం, త్వరలోనే జీఎస్టీ సమస్య కూడా పరిష్కారం అవుతుంది అని లోకేష్ అన్నారు. మంగళగిరిలో ఉన్న స్వర్ణకారులకి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మెరుగైన డిజైన్లు తయారు చేసే శిక్షణ ఇస్తామని అన్నారు, దక్షణ భారత దేశానికి గోల్డ్ హబ్ గా మంగళగిరిని తీర్చిదిద్దడానికి సుమారుగా 25 ఎకరాల్లో ప్రత్యేక గోల్డ్ హబ్ ఏర్పాటు కు కసరత్తు ప్రారంభించామని లోకేష్ తెలిపారు. మంగళగిరి లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన అనేక సమస్యలు ఉన్నాయి. నేను వేసే ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపు ఉంటాయని స్పష్టం చేశారు. మూడు నెలలు రాజకీయాల కోసం పోరాడాం ఇప్పుడు 4 ఏళ్ల 9 నెలలు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేద్దాం అని లోకేష్ పిలుపు ఇచ్చారు. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపం నిర్మించారని, సంఘం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో యువత ను భాగస్వామ్యం చెయ్యాలని, మంగళగిరి చరిత్ర తెలుసుకోవడంతో పాటు చరిత్ర ను కాపాడటం కోసం యువత అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని లోకేష్ అన్నారు. ఈ కార్క్యమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతురావు ఆలయ అభివృద్ధి, చేనేత, స్వర్ణకారుల సంక్షేమం కోసం మంత్రి లోకేష్ కు పలు సూచనలు చేశారు. జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం తో చర్చించడం, ఒకవేళ కేంద్రం ఒప్పుకోక పోతే జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మురుగుడు హనుమంతు రావు అన్నారు. పెద్దలందరితో చర్చించిన తరువాత అన్ని కార్యక్రమాలు చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతురావు, పంచుమర్తి అనురాధ, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, పద్మశాలీయ బహూత్తమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.